జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
బుధవారం, ఫిబ్రవరి 18, 2026 పేజీలు:7

## స్వపార్టీ కుతంత్రాలు... ప్రజాస్వామ్యానికి చేదు

# గుణపాఠాలు.!

- మేయర్ రేసులో ఉన్నామన్న అక్కసుతో మమ్మల్ని ఓడగొట్టారు..
-స్వంత పార్టీ నేతలపై సీనియర్ నేత ఎన్. పి. వెంకటేష్, మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ ఆరోపణలు.



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి బ్యూరో)**
రాజకీయాల్లో ప్రత్యర్థి దెబ్బ తట్టుకోవచ్చు... కానీ "మనవాడి మోసం" తట్టుకోవడం కష్టం. రాజకీయాల్లో "పాము కాటుకంటే తనవాడి దెబ్బే బలంగా ఉంటుంది" అని అంటారు. సీనియర్ నేత ఎన్. పి. వెంకటేష్, మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ చేసిన ఆరోపణలు ఇదే వాస్తవాన్ని బలంగా వినిపిస్తున్నాయి. తమను ఓడగొట్టేందుకు స్వంత పార్టీ వాళ్లే డబ్బులు, మద్యం పంపిణీ చేశారని బహిరంగంగా చెప్పడం చిన్న ఆరోపణ కాదు ఇది పార్టీ అంతర్గత వ్యవస్థలపైనే ప్రశ్నార్థకం."చెట్టు మీద కూర్చొని వేరే చెట్టును నరుకుతారా?" అన్నట్టు, ఒకే జెండా కింద నడుస్తూ, ఒకరిని ఒకరు కూలదోయాలనే రాజకీయాలు పెరిగితే... అది గెలుపా? లేక విలువల పరాభవమా? ఓటర్ని గెలవడానికి

- మిగతా 2లో..

## మ్యాపింగ్ ప్రక్రియ

# పకడ్బందీగా చేపట్టాలి

- ప్రత్యేక సమగ్ర సవరణకు ముందస్తు ఏర్పాట్లపై సీఈఓ సమీక్ష



## వేసవిలో ప్రజలకు త్రాగునీటి

# ఇబ్బందులు రాకుండా చూడండి

## మిషన్ భగీరథ ప్లాంట్ ను అధికారులతో కలిసి పరిశీలించిన మంత్రి జూపల్లి



**కొల్లాపూర్ ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ మున్సిపాలిటీ కి సింగోటం ప్లాంట్ నుంచి వచ్చే మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ ను కొల్లాపూర్ మున్సిపల్ ఛైర్మన్ రెడ్డి జ్యోతి సత్యం కౌన్సిలర్ లతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు.రాబోయే వేసవి కాలంలో కొల్లాపూర్ ప్రజలకు ఎలాంటి త్రాగునిటీ ఇబ్బంద్దులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులకు మంత్రి జూపల్లి ఆదేశించారు.

- మిగతా 2లో..



## సంత్ సేవాలాల్

# విగ్రహ స్థాపనకు కృషి

- దేశంలోనే అతిపెద్ద విగ్రహ ఏర్పాటుకు సీఎం కృషి
- 20 ఎకరాల స్థలం పరిశీలన
- ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి కె ఎస్ శ్రీనివాస్ రాజ్



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు దేశంలోనే సంతు సేవలల్అతిపెద్ద విగ్రహ స్థాపనకు కృషి చేస్తున్నట్టు సీఎం ముఖ్య కార్యదర్శి అన్నారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి కే .యస్ శ్రీనివాస్ రాజ్, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్, అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ, ఇతర గిరిజన నాయకులు మరియు అధికారులు కలిసి నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని పదర మండలం మద్దిమడుగు గ్రామంలో

- మిగతా 2లో..

## స్వపార్టీ కుతంత్రాలు... ప్రజాస్వామ్యానికి చేదు

# గుణపాఠాలు..!

అజెండా సరిపోక, సీసా, నోట్లపై ఆధారపడితే అది ప్రజాస్వామ్యానికి నేరుగా చెంపదెబ్బ.

ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం పంపిణీ ఆరోపణలు కొత్తవి కావు. కానీ ఈసారి "మన ఇంట్లోనే పొగ" కనిపిస్తోంది. "నిప్పు లేనిదే పొగ రాదు" అంటారు. ఆరోపణలు అబద్ధమైతే వెంటనే ఖండించాలి. నిజమైతే విచారణ తప్పనిసరి. లేకపోతే "గుడ్డి చూపించిందని దారి మారదు" అన్నట్టే ప్రజలు నమ్మకం కోల్పోతారు.

ఇక్కడ అసలు ప్రశ్న --- కాంగ్రెస్ పార్టీ లో పార్టీ క్రమశిక్షణ ఎక్కడ.? అంతర్గత ప్రజాస్వామ్యం ఎంత బలంగా ఉంది.? అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత ఉందా.? ఖర్చుల పర్యవేక్షణ నిజంగానే జరుగుతుందా.? లేక "పైకి పూలమాల... లోపల ముళ్లకంచె"లా వ్యవహారమా?

ఓటర్ని మద్యం సీసాతో కొలవడం అంటే అతని ఆత్మగౌరవాన్ని అవమానించడం. "ఓటు రాజు చేతిలో ఆయుధం" --- దాన్ని సీసా కోసం మార్చుకుంటే రాజ్యం బలహీనమవుతుంది. ప్రజాస్వామ్యం సత్యం మీద నిలవాలి గాని, సీసాలపై కాదు.

ఈ ఆరోపణలు కేవలం ఇద్దరి పరువు విషయమా.? కాదు కాదు ఇది మొత్తం రాజకీయ వ్యవస్థకు పెట్టిన పరీక్ష. "కప్ప చీకట్లో కూత పెట్టినా వెలుగు రాదు" --- కాబట్టి మాటలతో కాదు, చర్యలతో సమాధానం ఇవ్వాలి. పారదర్శక విచారణ, స్పష్టమైన నివేదిక, బాధ్యులపై కఠిన చర్య --- ఇవే పార్టీలో నమ్మకాన్ని తిరిగి తెస్తాయి.

లేకపోతే ప్రజలు ఒకే ప్రశ్న అడుగుతారు:
"మీరే మీవాళ్లను గెలిపించుకోలేకపోతే... మమ్మల్ని ఎలా నడిపిస్తారు.? అని.."

రాజకీయాల్లో గెలుపు ముఖ్యం. కానీ విలువలతో గెలవడం మరింత ముఖ్యం. "మంచి విత్తనం వేస్తేనే కదా మంచి పంట పండేది.." లేకపోతే కాయలు కాకుండా ముళ్లే పుడతాయి.

"రెండు పదవుల రగడ... ఒకే జెండాలో రెండు గూట్లు?" అక్కసు రాజకీయాలా.? లేక విలువల వైఫల్యమా.?

రాజకీయాల్లో ప్రత్యర్థి దెబ్బ కంటే, "మనవాడి మెలిక" ప్రమాదకరం అంటారు. తాజాగా వచ్చిన ఆరోపణలు అదే దృశ్యాన్ని చూపిస్తున్నాయి. మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ భార్య కె.స్వప్న యాదవ్ ను ఓడగొట్టేందుకు "ఒక్క ఇంట్లో రెండు పదవులు ఎందుకు?" అనే నినాదంతో ప్రచారం సాగిందని, అదే సమయంలో ఎంపీ వెంకటేష్ కుమార్తె నెల్లి నేహా శ్రీ ఓటమి కోసం కుల సంఘాలను రెచ్చగొట్టి పని చేయించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇవన్నీ సొంత పార్టీ నాయకులపైనే మోపడం రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతోంది.

"ఇంట్లోనే ఇసుక పోస్తే గోడలు ఎలా నిలుస్తాయి?" అన్న ప్రశ్న ఇక్కడ సహజం. ఒకవైపు సామాజిక న్యాయం, సమాన అవకాశాలు అంటూ నినాదాలు... మరోవైపు అంతర్గతంగా అక్కసు రాజకీయాలు నడుస్తున్నాయనే ఆరోపణలు. "పైకి పూలమాల... లోపల ముళ్ల కంచె" అన్నట్టు కాంగ్రెస్ పార్టీ లో పరిస్థితి నెలకొంది.?

లక్ష్మణ్ యాదవ్ విషయంలో "ఒక్క ఇంట్లో రెండు పదవులు" అంటూ ప్రచారం జరిగిందని అంటున్నారు. అయితే అదే వాదనను నైతిక చర్చగా తీసుకోవాలా? లేక ఎన్నికల గణితంలో భాగంగా ఉపయోగించిన ఆయుధమా? రాజకీయాల్లో కుటుంబాధిపత్యంపై చర్చ అవసరమే. కానీ అది సూత్రప్రాయంగా ఉండాలి గాని, వ్యక్తిగత అక్కసుగా మారితే అది విలువల్ని దిగజార్చి బలహీనపరుస్తుంది.

ఎంపీ వెంకటేష్ కుమార్తె నేహా శ్రీ ఓటమి విషయంలో కుల సంఘాలను రెచ్చగొట్టారని ఆరోపణలు మరింత తీవ్రమైనవి. "కులం కవచం, ఓటు ఆయుధం"గా మారితే ప్రజాస్వామ్యం ఎటు దారి తీస్తుంది? కుల సంఘాల పేరుతో ఓటర్లను మళ్లించడం, పైగా డబ్బు--మద్యం పంపిణీ జరిగిందనే ఆరోపణలు కలిస్తే... అది సాధారణ రాజకీయ పోటీ కాదు, నైతిక సంక్షోభం.

"మేయర్ రేసులో ఉన్నామన్న అక్కసే ఈ తతంగానికి ప్రధాన కారణం" అని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంటే పోటీ పరాజయాన్ని జీర్ణించుకోలేక అంతర్గతంగా కుట్రలకు పాల్పడ్డారా.? లేక ఈ ఆరోపణలే మరో రాజకీయ వ్యూహమా.? "నిప్పు లేనిదే పొగ రాదు" అంటారు... కానీ కొన్నిసార్లు పొగతోనే మంటల మాయ కూడా చేస్తారు.

ఇక్కడ అసలు ప్రశ్న --- "కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ" ఎక్కడ ఉంది ?

ప్రజాస్వామ్యం మద్యం సీసాల మీద గెలవకూడదు, సిద్ధాంతం మీద గెలవాలి. కులాల పేరుతో, అక్కసు పేరుతో, కుటుంబాల పేరుతో నడిచే రాజకీయాలు చివరికి ఓటర్లనే అవమానిస్తాయి. "ఓటు రాజు చేతిలోని తీర్పు" --- ఆ తీర్పును గౌరవించని రాజకీయాలు ఎంతకాలం నిలుస్తాయి.?

### మ్యాపింగ్ ప్రక్రియ

## పకడ్బందీగా చేపట్టాలి

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి బ్యూరో ) :** ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియను ఎలాంటి లోపాలకు తావులేకుండా పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలతో మ్యాపింగ్ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ, బూత్ స్థాయి అధికారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించి మ్యాపింగ్ ప్రక్రియను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. బీఎల్‌ఓలు ఇంటింటికీ తిరిగి ఖచ్చితమైన వివరాలు సేకరించాలని, గ్రామ పాలన అధికారులు తదితరులను సహాయకులుగా నియమించి వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకుని బూత్ స్థాయి ఏజెంట్ల నియామకంపై అవగాహన కల్పించాలని చెప్పారు. బీఎల్‌ఓల పనితీరును పర్యవేక్షకులు, ఏఈఆర్‌ఓలు నిరంతరం పర్యవేక్షిస్తూ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని స్పష్టం చేశారు. బూత్ స్థాయి అధికారుల వివరాలను ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని, పెండింగ్‌లో ఉన్న ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వడగళ్ల వానలతో ముప్పు.. పొంచి ఉన్నది..

**-రైతులు పంటల రక్షణకు ముందస్తు చర్యలు తీసుకోవాలి**

**- ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి**



జడ్చర్ల, ఫిబ్రవరి 17, ప్రజా జ్యోతి

రాష్ట్రంలో ఈనెల 22వ తేదీ నుండి ఉరుములు, మెరుపులు, వడగళ్లతో కూడిన అకాల వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ నుంచి జగిత్యాల, మంచిర్యాల, ములుగు వరకు ఉత్తర, తూర్పు తెలంగాణ ప్రాంతాల్లో ఫిబ్రవరి 22న చెదురుమదురుగా తుఫానులు సంభవించే అవకాశం ఉందని, అనంతరం ఫిబ్రవరి 23, 24 తేదీల్లో హైదరాబాద్, వరంగల్, సిద్దిపేట, ఖమ్మం, కరీంనగర్, సూర్యాపేట, భద్రాచలం వంటి మధ్య, తూర్పు, దక్షిణ తెలంగాణ ప్రాంతాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశముందని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో 20--40 మిల్లీమీటర్ల వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, వడగళ్ల వానలు పంటలకు నష్టం కలిగించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. రైతులు తమ పంటలను కల్లాల్లో భద్రపరిస్తే టార్పాలిన్లతో కప్పి తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పంట కోత దశలో ఉన్న రైతులు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. వాతావరణ పరిస్థితుల్లో మార్పులు ఉంటే ఫిబ్రవరి 20న మరిన్ని వివరాలు వెల్లడిస్తారని తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తగా ఉండాలని, ఆరుగాలం కష్టించి పండించిన పంటలు నష్టపోకుండా చూసుకోవడం ప్రతి రైతు బాధ్యత అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

### సంత్ సేవాలాల్

## విగ్రహ స్థాపనకు కృషి

సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ స్థాపనకు ప్రతిపాదించిన 20 ఎకరాల స్థలాన్ని వారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ. గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని దేశంలోనే అతిపెద్దదిగా నిర్మించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని తెలిపారు. క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించి, స్థానిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు పేర్కొన్నారు.

లంబాడీల సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా విగ్రహ నిర్మాణానికి సంబంధించి పది నెలల్లో పక్కా ప్రణాళికలు రూపొందించి, త్వరలో అధికారిక ప్రకటన చేయనున్నట్లు తెలిపారు. ప్రతిపాదిత స్థలం నల్లమల్ల అటవీ ప్రాంత పరిధిలో ఉండటంతో భౌగోళిక పరిస్థితులు, భద్రతా అంశాలు, రవాణా సౌకర్యాలు మరియు ప్రజలకు సులభ వసతులు ఉండేలా వంటి అంశాలను అధికారులు సమగ్రంగా చర్చించి ప్రణాళికలు రూపొందించి ముఖ్యమంత్రికి సమర్పించనున్నట్లు తెలిపారు. స్థానిక అధికారులతో సమీక్ష నిర్వహించి అవసరమైన మౌలిక వసతులపై చర్చించారు.

బంజారా సమాజానికి ఆధ్యాత్మిక మార్గదర్శకుడిగా గుర్తింపు పొందిన సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ నిర్మాణం ద్వారా సమాజానికి, దేశానికి గౌరవ సూచకంగా ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు.

స్థానిక గిరిజన నాయకులతో చర్చించి అందుకు అనుగుణంగా విగ్రహ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ. సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడం దేశానికి ఒక దిక్సూచిగా నిలుస్తుందని నల్లమల్ల ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి సంకల్పించడం ఎమ్మెల్యేగా నా అదృష్టంగా భావిస్తున్నానని, ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మద్దిమడుగు ఆంజనేయస్వామి దేవస్థానం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే తెలిపారు. దేశంలోనే నల్లమల్ల ప్రాంతం సుస్థిరంగా నిలిచిపోయేలా ముఖ్యమంత్రి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

కృష్ణా నదిపై వంతెనను నిర్మిస్తే ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకు రవాణ సౌకర్యంతో పాటు మద్దిమడుగు పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ..సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పం ముఖ్యమంత్రికి బలంగా ఉండడం గిరిజనుల అదృష్టంగా భావిస్తున్నట్లు ఎంపీ తెలిపారు. సమ్మక్క సారక్క జాతరలో ఏ విధమైన అభివృద్ధి చెందిందో మద్దిమడుగు అదే తరహాలో అభివృద్ధి చెందాలని సంకల్పంతో ముఖ్యమంత్రి ఉన్నారని, మైదాన ప్రాంతంలో నివసించే గిరిజనులను అభివృద్ధి పరచాలని ఉద్దేశం ఈ ప్రభుత్వానికి ఉందని అదే స్థాయిలో ముఖ్యమంత్రి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్లో సంత్ సేవాలాల్ విగ్రహాలకు ఆదర్శంగా తీసుకొని నల్లమల్లలో అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసే విగ్రహాన్ని దేశస్థాయి ప్రతిష్టను ప్రతిబింబించేలా ఉంటుందని ఎంపీ ఈ సందర్భంగా తెలిపారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ. గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గిరిజన ల అదృష్టంగా భావిస్తున్నామని, గిరిజన ప్రాంతాల అభివృద్ధి ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు అదేవిధంగా గిరిజన ప్రాంతాలను అభివృద్ధి పరుస్తూ వారి ఆర్థిక స్థితిగతులను పెంచే విధంగా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు.

నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ మాట్లాడుతూ.

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆలోచనలు ముందుకు తీసుకుపోయే విధంగా జిల్లా యంత్రాంగం అన్ని వసతులతో పాటు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

విగ్రహ ఏర్పాట్లకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ విగ్రహ ఏర్పాట్లు రానున్న సంవత్సర కాలంలో పూర్తిచేసేలా నిరంతరం జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ ఎన్ సి మోహన్ నాయక్ , ఆలిండియా బంజారాల నాయకుడు రామ్ నాయక్, మాజీ చైర్మన్ దేశవత్ రాములు నాయక్ చందు నాయక్ భీచ్య నాయక్. ఇతర గిరిజన నాయకులు ఆలయ అర్చకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 17:**

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా శాంతినగర్ లోబిఆర్ఎస్ పార్టీ వడ్డేపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కరుణ సూరి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వడ్డేపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కరుణ సూరి మాట్లాడుతూ..తెలంగాణ జాతిపిత ఉద్యమ ప్రగతి రథసారథి బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని కేసీఆర్ అనే మూడు అక్షరాలు జై తెలంగాణ యుద్ధ నినాదం దశాబ్దాల ఆకాంక్షల ప్రతిధ్వని,తెలంగాణ ఆత్మగౌరవ గర్జన అని పేర్కొన్నారు.కేసీఆర్ అంటే ఉద్యమ స్ఫూర్తికి ప్రతిరూపం తెలంగాణ ప్రజల గుండెల్లో నిత్య సూర్యోదయం అని తెలిపారు.కేసీఆర్ ఒక ఉద్యమం ఒక విజన్ యుగ ప్రభంజనం అని వ్యాఖ్యానించారు.యావత్ తెలంగాణను ఏకతాటిపై నడిపి ఉద్యమం పుట్టించి,ఆ ఉద్యమాన్ని రాష్ట్ర ఆవిర్భావంగా తీర్చిదిద్దిన దృఢసంకల్పం అని అన్నారు.ఉద్యమనిర్మాతగా ప్రగతి ప్రదాతగా దేశచరిత్రలో సువర్ణాధ్యాయాన్ని లిఖించుకున్న మీ జన్మదినం తెలంగాణ ప్రజలకు పర్వదినం



అని అన్నారు.కేసీఆర్ నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో వర్ధిల్లాలని జాతికి మీ నాయకత్వం మరిన్ని దశాబ్దాలు దిశా నిదర్శనం చేయాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ ప్రజలకు ఎనలేని విశ్వాసం,ఎనలేని ప్రేరణ అయిన ప్రియతమనేత కేసీఆర్ కి మరోసారి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల పట్టణంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు







**గద్వాల (ప్రజా జ్యోతీ) ఫిబ్రవరి 17:**

గద్వాల మాజీ మున్సిపాలిటీ చైర్మన్ బిఎస్ కేశవ్ ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుక ఘనంగా.గద్వాల పట్టణంలోని వైయస్సార్ సర్కిల్ వద్ద తెలంగాణ జాతిపిత ఉద్యమ ప్రగతి రథసారథి బీఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ కేక్ కటింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాసు గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ హనుమంతు నాయుడు హాజరై,కేక్ కట్ చేసి,జన్మదిన వేడుకలు జరిపారు.ముందుగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి,పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ..కేసీఆర్ అనే మూడు అక్షరాలు జై తెలంగాణ యుద్ధ నినాదం,దశాబ్దాల ఆకాంక్షల ప్రతిధ్వని,తెలంగాణ ఆత్మగౌరవ గర్జన అని పేర్కొన్నారు.కేసీఆర్ అంటే ఉద్యమ స్ఫూర్తికి ప్రతిరూపం,తెలంగాణ ప్రజల గుండెల్లో నిత్య సూర్యోదయం అని తెలిపారు.కేసీఆర్ ఒక ఉద్యమం ఒక విజన్ యుగ ప్రభంజనం అని వ్యాఖ్యానించారు.యావత్ తెలంగాణను ఏకతాటిపై నడిపి, ఉద్యమం పుట్టించి,ఆ ఉద్యమాన్ని రాష్ట్ర ఆవిర్భావంగా తీర్చిదిద్దిన దృఢసంకల్పం అని అన్నారు.ఉద్యమనిర్మాతగా ప్రగతి ప్రదాతగా దేశచరిత్రలో సువర్ణాధ్యాయాన్ని లిఖించుకున్న మీ జన్మదినం తెలంగాణ ప్రజలకు పర్వదినం అని అన్నారు.కేసీఆర్ నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో వర్ధిల్లాలని, జాతికి మీ నాయకత్వం మరిన్ని దశాబ్దాలు దిశా నిదర్శనం చేయాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పులిపాటి వెంకటేష్,చంటన్న,టి ఎన్ ఆర్ జగదీష్,చిత్తరి కిరణ్, మోహన్, రాముడు,కోటేష్, రామకృష్ణ,నరసింహులు, బీచుపల్లి, మోనేష్,గంజిపేట రాజు,సాకి డేవిడ్,బాసు గోపాల్,గాజుల కృష్ణారెడ్డి, నాగరాజు,గోపాల్ రెడ్డి,ముని రెడ్డి,రంజిత్ కుమార్,ఎస్.రాము నాయుడు,తిమ్మప్ప గౌడ్,ముని మౌర్య, వెంకటేష్,ప్రవీణ్, వంశీ, రాజు,కృష,రాము,హరి, నరసింహులు,అంజి,చాకలి శ్రీనివాసులు,రవి, రాజేష్,వీరేష్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం

**గద్వాల (ప్రజా జ్యోతీ) ఫిబ్రవరి 17:**

గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్డు, అన్నదన కార్యక్రమం చేసిన గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు మాజీ జెడ్పిటిసి బాసు శ్యామల,గద్వాల మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ 72వ జన్మదినం సందర్భంగా బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని బీఎస్.కేశవ్ తో కలిసి బాసు శ్యామల హనుమంతు నాయుడు ప్రారంభించారు. అనంతరం,శ్రీ కళ్యాణ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ వారు వారిని శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దుబ్బన్న,కిరణ్, మోహన్, రాముడు,కోటేష్, రామకృష్ణ, నరసింహులు, బీచుపల్లి,యూసఫ్,మోనేష్,గంజిపేట రాజు,వెంకటేష్ నాయుడు,సాకి డేవిడ్,బాసు గోపాల్, వెంకటేష్,ఎస్.రాము నాయుడు,గాజుల కృష్ణారెడ్డి,నాగరాజు, గోపాల్ రెడ్డి,ముని రెడ్డి,రంజిత్ కుమార్,ఎస్.రాము నాయుడు,తిమ్మప్ప గౌడ్,వినయ్,ముని మౌర్య,లోకేష్, గోవిందు,డ్యామ్



శ్రీను,వెంకటేష్, ప్రవీణ్, వంశీ, రాజు, కృష, రాము,హరి,నరసింహులు,రాజు,అంజి,చాకలి శ్రీనివాసులు,రవి, ప్రహ్లాద్,రాజేష్,వీరేష్ మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు



**కల్వకుర్తి,ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)**

కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. గ్రామంలోని వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు అనంతరం కేకు కట్ చేసి కెసిఆర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దేశం పుల్లారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య, ఉప సర్పంచ్ నిజాముద్దీన్, మాజీ సర్పంచ్ లు దేశం వెంకటరెడ్డి, కృష్ణయ్య, మాజీ ఎంపిటిసి కడల సంతోష్ మల్లేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ మదన్ మోహన్ రావు, విజయ డైరీ చైర్మన్ కంకల శ్రీశైలం,వార్డు సభ్యులు కిషోర్, బాలరాజ్, మల్లేష్, జంగమయ్య, మాజీ వార్డు సభ్యులు పురం రాంరెడ్డి, డొక్కా లింగం, యువ నాయకులు తాండ్ర తిరుపతి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డిప్యూటీ మేయర్ ఎంఎస్ఆర్‌కు అభినందనల వెల్లువ

**రామ్ మందిర్ చౌరస్తాలో కేక్ కట్టింగ్ చేసిన డిప్యూటీ మేయర్ మారెపల్లి**



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**

మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో నూతన డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన మారేపల్లి సురేందర్ రెడ్డి (ఎంఎస్ఆర్)కు ఘన స్వాగతం లభించింది. మంగళవారం సాయంత్రం రామ్ మందిర్ చౌరస్తాలో రామ్ మందిర్ క రాజా సంఘం ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ ఎంఎస్ఆర్ కేక్ కట్ చేసి కార్యకర్తలతో ఆనందాన్ని పంచుకున్నారు. “పని మాట్లాడాలి గాని పదవి కాదు” అన్నట్టు ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతానని తెలిపారు. నగర అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజల సమస్యల పరిష్కారం తన ప్రాధాన్యతలని స్పష్టం చేశారు.

సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, ఎంఎస్ఆర్ సాధించిన విజయంతో మహబూబ్‌నగర్ పట్టణానికి కొత్త ఊపు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. యువత, మహిళలు పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. చౌరస్తా పరిసరాలు హర్షధ్వానాలతో మార్మోగాయి.

“మంచి నాయకుడుంటే మట్టికూడా బంగారమవుతుంది” అన్న నానుడిని నిజం చేస్తూ, ఎంఎస్ఆర్ నాయకత్వంలో పట్టణం అభివృద్ధి దిశగా మరింత ముందుకు సాగాలని స్థానికులు ఆకాంక్షించారు.

# విద్యతోనే సమాజంలో సమూల మార్పు

**-గిరిజన బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ**

**- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**





**అచ్చంపేట ఫిబ్రవరి 17( ప్రజా జ్యోతి)**

సమాజంలో విద్య అభివృద్ధితో సమూల మార్పులు చెందుతాయని నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.అచ్చంపేట మండల పరిధిలోని ఐనోల్ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలను మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేసి, వసతులు, భోజన నాణ్యత, మరియు పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆరా తీసి, నాణ్యమైన విద్యను, పౌష్టికాహారాన్ని అందించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా కిచెన్ షెడ్, కూరగాయలు, బియ్యం, పప్పులు, ఇతర సామగ్రిని పరిశీలించారు.ఎట్టి పరిస్థితుల్లో మెనూ ప్రకారం వంటలు చేయాలన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడవద్దని సూచించారు. వంట విషయంలో ఎలాంటి పొరపాట్లు చేయవద్దని సిబ్బందిని హెచ్చరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.రానున్న పదవ తరగతిలో పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా బాలికలను సంసిద్ధం చేయాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. 100% ఉత్తీర్ణత సాధించాలని, పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చేలా కృషి చేయాలని కోరారు.విద్యాతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రతి విద్యార్థిని తప్పనిసరిగా విద్యావంతురాలు కావాలని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని కలెక్టర్ ఈ సందర్భంగా విద్యార్థినులకు సూచించారు.తరగతి గదిలో విద్యార్థుల గణిత, ఆంగ్ల సామర్థ్యాలను కలెక్టర్ పరిశీలించారు. సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గిరిజన బాలికల పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు ఉన్నారు

## కొల్లాపూర్‌లో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు.





**కొల్లాపూర్ ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లో కొల్లాపూర్ మాజీ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి అభిమానులు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మంగళవారం రోజు ఘనం గా నిర్వహించుకున్నారు.

కొల్లాపూర్ పట్టణం లోని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి స్వగృహం నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో మోటార్ సైకిల్ ర్యాలీని కొల్లాపూర్ పట్టణ వీధుల గుండా నిర్వహిస్తూ కొల్లాపూర్ లోని ఎన్టీఆర్ చౌరస్తా చేరుకొని అక్కడ బాణాలు కాలుస్తూ, కేక్ కట్ చేస్తూ కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి బీరం హర్ష వర్ధన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి, జై కేసీఆర్ జై జై కేసీఆర్ జై కేటీఆర్ జై బీరం హర్షవర్ధన్ రెడ్డి అంటూ నినాదాలు చేస్తూ కేసీఆర్ జన్మదిన వేడుక సందర్భం గా కేక్ కట్ చేసి పంపిణీ చేసుకున్నారు.

## ఐజ మున్సిపల్ చైర్మన్ సీఎం.సురేష్ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

**-నూతన మున్సిపల్ చైర్మన్ అయిన వెంటనే కెసిఆర్ జన్మదిన వేడుకను చేయడం సంతోషంగా ఉంది- చైర్మన్ సురేష్**





**ఐజ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 17:**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఐజ పట్టణ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ నేతృత్వంలో అత్యంత వైభవంగా కెసిఆర్ జన్మదిన వేడుక నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా నూతన మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూ.. ఐజ మున్సిపల్ చైర్మన్ అయిన వెంటనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు చేయడం చాలా సంతోషకరంగా ఉంది. కేసీఆర్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం అద్భుతమైన అభివృద్ధిని సాధించిందని ఎన్నో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరువయ్యాయని కొనియాడారు.కేసీఆర్ దార్శనికతతో కూడిన పరిపాలన కోసం నేడు ప్రజలందరూ మళ్ళీ ఎదురుచూస్తున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు

ఈ వేడుకల్లో బీఅర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకటరాములు, మున్సిపల్ వైస్ చైర్మన్ మాల నరసింహులు, సీనియర్ నాయకులు మల్లికార్జున రెడ్డి , అబ్బాయి వెంకట్రాములు, బీ అర్ ఎస్ వీ జిల్లా కో-ఆర్డినేటర్ పల్లయ్య,మాస్టర్ మధు ముఖ్య అతిథులుగా హాజరయ్యారువార్డు కౌన్సిలర్లు తిరుమలేష్,రజాక్, మహేశ్వరి వెంకన్న గౌడ్, సరోజ పెద్దయ్య,ఎరుకలి శివ,డాక్టర్ కృష్ణ ,నరసమ్మ రఘు,మున్సిపల్ మాజీ చైర్మన్ రాజేశ్వరి ఏలియాజర,ఉండేకారి మల్లయ్య,పాల్గొన్నారు.అలాగే మున్సిపల్ చైర్మన్ సీఎం.సురేష్,విద్యార్థి, యువజన నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ జన్మదిన వేడుకలను జయప్రదం చేశారు.

## డ్రోన్‌తో కేసీఆర్ జన్మదిన వేడుకలు



**కొల్లాపూర్ ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి**

పెంట్లవెల్లి మండల పరిధిలో ఉన్న జటప్రోలు గ్రామం లో టిఆర్ఎస్ పార్టీ నాయకులు వరి పంట పొలాల దగ్గర డ్రోన్ తో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను తెలియజేశారు.

స్వరాష్ట్ర సాధకుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి మాజీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి జన్మదిన సందర్భంగా పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో కెసిఆర్ గారికి ఇష్టమైన పచ్చటి వరిచెల్లలో డ్రోన్ ద్వారా గాలిలోకి భారత రాష్ట్ర సమితి జెండాను ఎగరవేయడం జరిగింది. అలాగే కేసీఆర్ గారి సైనికులు పచ్చటి వరి చేనులో కేసీఆర్ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి జై తెలంగాణ నినాదాలతో కేసీఆర్ గారికి జన్మదిన వేడుకల శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## దేశంలోనే తెలంగాణకు ప్రత్యేక గుర్తింపును తెచ్చిన మహానీయుడు కేసీఆర్

**రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి**

**కల్వకుర్తి లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు**

**పెద్ద సంఖ్యలో హాజరైన పార్టీ కార్యకర్తలు నాయకులు**

**సర్కార్ దవాఖానాలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ**

**కల్వకుర్తి, ఫిబ్రవరి 17( ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతోపాటు, అభివృద్ధి పథంలో తెలంగాణ రాష్ట్రాన్ని నడిపి దేశంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా తీర్చిదిద్దిన ఘనుడు, మహనీయుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి కొనియాడారు. కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని కల్వకుర్తిలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చడంతో పాటు దశాబ్ద కాలం పాటు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో తీర్చిదిద్ది, దేశంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా సంక్షేమ పథకాలను అమలు చేసిన మహనీయుడు, గొప్ప పరిపాలకుడు కేసీఆర్ అని గుర్తు చేశారు. రైతుబంధు, రైతు బీమా, కళ్యాణలక్ష్మి, హరితహారం, కేసిఆర్ కిట్లు, ఆసరా పింఛన్లు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి పేద ప్రజలకు అండగా ఉన్నారని అన్నారు. అధికారం కోల్పోయి రెండేళ్లు గడిచిన నేటికీ కేసీఆర్ ని తలచుకుంటున్నారని, ఆయన పాలన తీరును మర్చిపోలేకపోతున్నారని చెప్పారు. దేవుడి ఆశీర్వాదం, ప్రజల ఆశీర్వాదంతో ఆయన నిండు నూరేళ్లు బ్రతికి తెలంగాణ ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగానే ప్రత్యేకంగా తయారు చేసిన కేక్ ను కట్ చేసి పార్టీ శ్రేణులకు, అభిమానులకు తినిపించారు. మహబూబ్నగర్ చౌరస్తాలో సంబరాలు జరుపుకున్నారు. కార్యకర్తలు సైతం ఉత్సాహంగా పాల్గొని కేసీఆర్ కు శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.కల్వకుర్తి సర్కార్ దవాఖానాలో రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. కేసీఆర్ జన్మదినశీ ఓ పండుగ వాతావరణాన్ని తలపించిందని పలువురు నేతలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు ఎడమ సత్యం, రాయచోటి శ్రీశైలం, మండల పార్టీ అధ్యక్షులు సింగం విజయ్ గౌడ్, మాజీ వైసిపి గోవర్ధన్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బావండ్ల మధు,నూతన కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.



# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు.. రక్తదాన శిబిరాలు...





**కొల్లాపూర్ ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి**

పెంట్లవెల్లి మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు భారీ కేకుతో పార్టీ కార్యకర్తలు అభిమానుల మధ్యన ఘనంగా వేడుకలు టిఆర్ఎస్ నాయకులు నిర్వహించారు. కెసిఆర్ జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలో రక్త దానం శిబిరాలు ఏర్పాటు చేశారు. ప్రైవేటు మెడికల్ ప్రాక్టికల్ ఆర్ఎంపీ డాక్టర్ కారంగి బ్రహ్మయ్య అధ్వారంలో పెబ్బేరు సరోజిని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి తో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.పెంట్లవెల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.తెలంగాణ సాధించిన మహా ఉద్యమ నేత,చావును జయించి 4 కోట్ల తెలంగాణ ప్రజల కలలను నెరవేర్చిన మహా నేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ జన్మదిన వేడుకలు ఘనంగా మండల కేంద్రంలో జరుపుకున్నారు. గులాబీ దళపతి మిషన్ భగీరథ సారధి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఆర్ఎంపీ డాక్టర్ కారంగి బ్రహ్మయ్య సహకారంతో పెబ్బేరు సరోజినీ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వారి చేత ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. మాజీ సర్పంచ్ రాజేష్ మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రభుత్వము రెండు సంవత్సరాల నాలుగు నెలలు సమయం గడుస్తున్న నాటి నుండి నేటి వరకు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీను అమలు చేయలేక ప్రజలకు మాయ మాటలు చెప్పుకుంటూఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే ప్రజలకు ఆరు గ్యారెంటీలో ఒక దానికి ఒకటి నిదానంగా చేస్తున్నామ్ అని ప్రజలను మభ్యపెట్టే మాటలు చెబుతున్నారని కేసీఆర్ బర్త్డే సందర్భంగా మాట్లాడారు.

టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సురేందర్ గౌడు మాట్లాడుతూ. రెండు నెలల కిందట జరిగిన లోకల్ బాడీ ఎన్నికల్లో గ్రామాలలో ప్రజలను ఎన్నో ఇబ్బందులు పెట్టి భయ ప్రాంతాలకు గురిచేసి గద్దెనెక్కిన ప్రజా ప్రతినిధులు ప్రభుత్వాన్ని ప్రజా పాలన ప్రభుత్వ నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కేసీఆర్ బర్త్డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో

పెంట్లవెల్లి మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి వర్కింగ్ ప్రెసిడెంట్ బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డ్ మెంబర్స్, మాజీ ఎంపీటీసీలు,జడ్పిటిసిలు,ఎంపీపీలు, కో-ఆప్షన్ నెంబర్స్,సొసైటీ చైర్మన్లు మరియునాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగి సహాయాకులకు అన్నప్రసాద పంపిణీ



**నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డుకుచెందిన బూర్గుల నరసింహారావు 2014 నుండి ప్రతినెలలో ఒకరోజు రోగి సహాయకులకు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో దత్త జయంతి,కార్తీక పౌర్ణమి,అమావాస్య,ప్రత్యేక రోజులలో నెలలోఒక రోజు 150 మందికి రోగి సహాయకులకు అన్నప్రసాదం,స్వీట్లు పండ్లు పంపిణీ చేస్తున్నారు. అందులో భాగంగానే మంగళవారం మాఘఅమావాస్యను పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో అన్న ప్రసాద పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ నందకిషోర్,కవిత,అరుణ,సాయిప్రకాష్,వెంకటయ్య,పద్మ,వెంకటేశ్వర రావు,గురునాథ్,డెస్కఇంచార్జ్ టి.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతికి సంబంధించిన ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్ కు టీములు ఏర్పాటు...



**కొల్లాపూర్ అక్టోబర్ 17 ప్రజా జ్యోతి**

పెంట్లవెల్లి మండల ఎంఈఓ పదవ తరగతికి సంబంధించిన ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్ కు టీంలు ఏర్పాటుచేయనైనది. ఈరోజు టీంలను ఏర్పాటుకోసం మీటింగ్ ఏర్పాటు చేసి టీములకు వారి వారి బాధ్యతలను అప్పగించనైనది. ఇట్టి ఈ టీములు రేపు అన ఈనెల 18 వ. తేదీ నుండి 22 వ. తేదీ వరకు ప్రతి హై స్కూల్ ను విజిట్ చేయనైనది. ఇందులో భాగంగా ప్రైవేటు హైస్కూల్ వారిని కూడా విజిట్ చేయడం జరుగుతుంది. కావున అందరు కూడా సన్నిద్ధులుగా ఉండాలని తెలిపారు.

# రాజ్యాధికారంలో అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ

**- అంతర్గత కుట్రలపై చర్యలు తప్పవని హెచ్చరిక**



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**

రాజ్యాధికారంలో అన్ని వర్గాలకు అవకాశాలు కల్పించాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి ఎస్. వినోద్ కుమార్ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి బీసీల్లోని అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యం కల్పించాలని సంకల్పించి, అందరిని ఒప్పించి ముదిరాజ్ కులానికి చెందిన గుమాల మమతను మేయర్‌గా ఖరారు చేశారని తెలిపారు. సామాజిక న్యాయం దిశగా తీసుకున్న ఈ నిర్ణయం పార్టీ సిద్ధాంతాలకు అనుగుణమని పేర్కొన్నారు.

కొంతమంది అంతర్గత, బాహ్య శక్తులు ఎమ్మెల్యేను మరియు కాంగ్రెస్ పార్టీని నష్టం కలిగించాలనే ఉద్దేశంతో కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. "చిల్లర రాజకీయాలకు తావులేదు" అంటూ ఇటువంటి చర్యలు మానుకోవాలని హెచ్చరించారు. అన్ని కులాలకు సమాన అవకాశాలు లభించేలా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని అన్నారు.


సీనియర్ కాంగ్రెస్ నేత ఎన్.పీ. వెంకటేష్ మాట్లాడుతూ, తన కుమార్తెను ఓడగొట్టేందుకు కొంతమంది పార్టీ కార్యకర్తలే డబ్బులు, మద్యం పంచారని ఆరోపించారు. ఇలాంటి దుర్మార్గ చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, దీనిపై అధికారికంగా ఫిర్యాదులు చేస్తామని తెలిపారు. ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ, తన భార్య మేయర్ అభ్యర్థిగా ఉన్నందున కొందరు పార్టీ వారే ఓడగొట్టేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ఏఐసీసీ, పీసీసీ నాయకత్వానికి ఫిర్యాదు చేస్తామని, రెండు మూడు రోజుల్లో సీఎం మరియు టీపీసీసీ అధ్యక్షుడిని కలిసి వివరాలు అందజేస్తామని తెలిపారు. ఈ

సమావేశంలో సీజే బెనహర్, సుభాష్ ఖత్రీ, రాములు యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులకు తీరని ద్రోహం అక్రమ కేసులు

**కల్వకుర్తి,ఫిబ్రవరి17 (ప్రజా జ్యోతి):**

మున్సిపాలిటీ ఎన్నికలలో, ఎన్నికల అనంతరం కల్వకుర్తి నియోజకవర్గం లో వివిధ పార్టీలు ఆర్యవైశ్యులకు తీరని ద్రోహం చేయడంతో పాటు అక్రమంగా కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆర్యవైశ్య మహాసభ మండల శాఖ అధ్యక్షుడు గంధం ప్రసాద్, మాజీ అధ్యక్షుడు శివాలయం శ్రీనివాస్ లు అన్నారు. మంగళవారం కల్వకుర్తిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కల్వకుర్తి మున్సిపాలిటీలో ఏ ఒక్క పార్టీ ఆర్యవైశ్యులకు స్థానం ఇవ్వలేదన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ ఎన్నికలలో బిఆర్ఎస్ 8 స్థానాలలో విజయకేతనం ఎగురవేసింది. ఆ పార్టీకి చెందిన పాపిశెట్టి రాముకు చైర్మన్ పదవి ఖరారు చేశారు. దీంతో క్షుద్ర రాజకీయాలకు తెరలేపి కుట్రపూరితంగా వ్యవహరిస్తూ కాంగ్రెస్, బిజెపి పార్టీలు చేతులు కలిపి చైర్మన్ పదవి ఆర్యవైశ్యునికి రాకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. ఇదంతా ఒక ఎత్తైతే ఆగ్రహంతో కొంతమంది కార్యకర్తలు చేసిన పనిని ఉప్పల వెంకటేష్, పాపిశెట్టి రాముకు అంటగట్టి వారిపై అక్రమంగా కేసులు బనయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. వెంటనే అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ కేసులను నిరసిస్తూ బుధవారం కల్వకుర్తి పట్టణంలోని వ్యాపార వాణిజ్య సముదాయాల బందుకు పిలుపునిస్తున్నట్లు వారు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఆందోళనలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని గంధం ప్రసాద్, శివాలయం శ్రీనివాస్, గంప శ్రీనివాసులు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు దొంతు శ్రీనివాసులు, నర్సింహులు గుప్తా, పూరి రమేష్ ,దాచేపల్లి మనోహర్, సామల నరసింహ, దాచేపల్లి తిరుపతయ్య, గణేష్, రాజు, శివ పాల్గొన్నారు.



# తెలంగాణ భవన్‌లో కేసీఆర్ జన్మదిన వేడుకలు

**- జన్మ దిన వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి శ్రీనివాస్ గౌడ్**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ లో ఘనంగా నిర్వహించబడ్డాయి. పార్టీ శ్రేణులు, అభిమానులతో తెలంగాణ భవన్ ప్రాంగణం కిక్కిరిసిపోయింది.

మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, మహమూద్ అలీ, జగదీష్ రెడ్డి, వి. శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్, లక్ష్మా రెడ్డి పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్, నవీన్ కుమార్ రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్ రావు, బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ సహా పలువురు నేతలు ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి అభివృద్ధి దిశగా కేసీఆర్ చూపిన దిశానిర్దేశం చరిత్రాత్మకమని కొనియాడారు. "నాయకుడు ఉంటేనే దిశ ఉంటుంది" అన్న నానుడి నిజం చేస్తూ కేసీఆర్ నాయకత్వం పార్టీకి, రాష్ట్రానికి మార్గదర్శకమైందని అభిప్రాయపడ్డారు.

కార్యక్రమానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ భవన్ ప్రాంగణం నినాదాలతో మార్మోగింది.



# 100 శాతం లక్ష్యాలు పూర్తి చేయాలి

## – సంక్షేమ పథకాల అమలుపై కలెక్టర్ విజయేందిర బోయి కఠిన ఆదేశాలు



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక సంక్షేమ కార్యక్రమాల అమలును వేగవంతం చేసి, మార్చి నెలాఖరుకు 100 శాతం లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో నిర్వహించిన వెబ్‌ఎక్స్ సమీక్షా సమావేశంలో అన్ని మండలాల ఎంపీడీవోలతో మాట్లాడిన ఆమె, వివిధ సంక్షేమ పథకాల అమలు పురోగతిపై రేపటికల్లా సమగ్ర నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు.సమీక్షలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణం, నర్సరీలు, గ్రామ సంస్థ (వీ.ఓ) భవనాలు, పాఠశాలలకు కంపౌండ్ గోడలు, మండల సమాఖ్య భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, గోదాములు, డ్రైనేజ్‌లు, సోక్‌పిట్ల నిర్మాణ పనుల పురోగతిపై సమగ్రంగా ఆరా తీశారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే పంపించాలని, వాటిని ప్రాధాన్యతగా పూర్తి చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి 100 శాతం గ్రౌండింగ్ పూర్తి చేసి, పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ శాఖ అధికారులకు సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి, పనుల పురోగతిని సమీక్షిస్తూ లబ్ధిదారులకు దశలవారీగా బిల్లుల చెల్లింపులు జరిగేలా చూడాలని పేర్కొన్నారు.కొన్ని ప్రాంతాల్లో ఇసుక కొరత, నిర్మాణ సామగ్రి ధరల పెరుగుదల కారణంగా ఇళ్ల నిర్మాణంలో జాప్యం జరుగుతున్నట్లు గమనించిన కలెక్టర్, మండల స్థాయి ధర నియంత్రణ కమిటీ సమావేశాలు నిర్వహించి నివేదికలను జిల్లా కార్యాలయానికి పంపించాలని సూచించారు.ఇందిరమ్మ కమిటీ సభ్యులు, స్థానిక సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులతో సమన్వయం పెంచి, మంజూరైన ఇళ్లను 100 శాతం గ్రౌండింగ్ చేయడంతో పాటు అధిక సంఖ్యలో లబ్ధిదారులు ప్రయోజనం పొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.
డ్రైనేజ్ కాలువలు, సోక్‌పిట్ల నిర్మాణంలో పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించి, మార్చి చివరికి అన్ని లక్ష్యాలను పూర్తిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జెడ్పీ సీఈఓ వెంకట్ రెడ్డి, ట్రైనీ డీపీఓ నిఖిల, డీఆర్‌డీఏ పీడీ నర్సింహులు, హౌసింగ్ పీడీ వెంకట ఉపేందర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత మరియు సాంకేతిక అవగాహన సదస్సు



**ఎర్రవల్లి/ఇటిక్యాల(ప్రజా జ్యోతి)ఫిబ్రవరి 17 :**
మండలంలోని వల్లూరు గ్రామంలో బ్యాంకు సేవలు, సామాజిక భద్రత పథకాలపై ఖాతాదారులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ఆర్థిక అక్షరాస్యత సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎం మనోహర్ రెడ్డి, ఎల్డీఎం శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు బ్యాంకు ఖాతాల నిర్వహణ, పొదుపు పథకాలు మరియు ప్రభుత్వ రుణాలు ఎలా పొందాలో వివరించారు. ముఖ్యంగా బ్యాంకు నామినీ సౌకర్యం, పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీవై వంటి సామాజిక భద్రత పథకాల ప్రాముఖ్యతను వారు నొక్కి చెప్పారు.టెక్నాలజీ పెరుగుతున్న తరుణంలో డిజిటల్ లావాదేవీల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. టీజీబీ చీఫ్ మేనేజర్ శ్రీనివాస్, సాసనూల్ టీజీబీ మేనేజర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బ్యాంకులు అందిస్తున్న వివిధ రుణ సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ సదస్సులో బాట్లదిన్నె గ్రామస్తులు, బ్యాంక్ సిబ్బంది మరియు ఖాతాదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బ్యాంకింగ్ నిబంధనలు, వడ్డీ రేట్లు మరియు పొదుపు ఆవశ్యకతపై అధికారులకు పలు ప్రశ్నలు వేసి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఇటువంటి సదస్సులు గ్రామీణ అభివృద్ధికి ఎంతో తోడ్పడతాయని అధికారులు అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ సాయికుమార్,డిస్టిక్ కోఆర్డినేటర్ శేఖర్ రెడ్డి,సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు మధు,రవిసాగర్,పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు,ఉప సర్పంచ్ కిషోర్ రెడ్డి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మంత్రోనిపల్లిలో ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు



**ధన్వాడ 17ఫిబ్రవరి (ప్రజా జ్యోతి)**
నారాయణ పేట జిల్లా ధన్వాడ మండలం మంత్రోనిపల్లి గ్రామంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను గ్రామ బీఆర్ఎస్ నాయకులు యువత మరియు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు గ్రామంలో ఉదయం నుంచే ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది కేసీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా నాయకులు మిఠాయిలు పంచి పేదలకు అన్నదానం నిర్వహించారు.
కార్యక్రమంలో మాట్లాడిన నాయకులు తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పోషించిన కీలక పాత్రను గుర్తు చేశారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ఆయన చేసిన దీక్షలు పోరాటాలు మరియు ముఖ్యమంత్రిగా అమలు చేసిన సంక్షేమ పథకాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడ్డాయని కొనియాడారు రైతు బంధు రైతు బీమా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వంటి పథకాల ద్వారా అనేక కుటుంబాలు లబ్ధి పొందాయని తెలిపారు గ్రామీణాభివృద్ధి సాగునీటి ప్రాజెక్టులు మౌలిక వసతుల అభివృద్ధిలో కేసీఆర్ దూరదృష్టిని వారు ప్రస్తావించారు
ఈ వేడుకల్లో మాజీ సర్పంచ్ పూజారి వెంకటేష్ ధన్వాడ మండల యూత్ ప్రధాన కార్యదర్శి ఎం నర్సింహులు గ్రామ అధ్యక్షుడు ఎ ఆంజనేయులు సి రాజు జె చెన్నయ్య వై కృష్ణయ్య బి రాజు సి రమేశ్ ఎస్ రాములు ఎన్ తిమ్మయ్య లక్ష్మయ్య వై రాములు అనంతయ్య ఎం నరేశ్ ఎం శేఖర్ జె శివ టి రమేష్ ఎం నరేందర్ కళ్యాణ్ వై రవి వై నవీన్ వై పండు తదితరులు పాల్గొన్నారుగ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమం మొత్తం ఉత్సాహభరితంగా ఐక్యంగా సాగింది



## పురుగుమందు ప్రభావం.. ప్రాణాలు కోల్పోయిన మహిళ

### –చికిత్స పొందుతూ మహిళ మృతి



చిన్నంబావి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి): చిన్నంబావి మండల పరిధిలోని వెల్లటూర్ గ్రామంలో పంట చేనులో పురుగుమందు పిచికారీ చేసిన అనంతరం ఓ మహిళ అస్వస్థతకు గురై, చికిత్స5 పొందుతూ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..వెల్లటూర్ గ్రామానికి చెందిన మల్లేశ్వరి (30) భర్తతో కలిసి మినుము పంటకు పురుగుమందు పిచికారీ చేసేందుకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చారు. అనంతరం ఆమె రాత్రి సమయంలో అస్వస్థతకు గురవడంతో కుటుంబ సభ్యులు జిల్లా ఆసుపత్రికి తరలించారు.అక్కడ పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్‌కు తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మల్లేశ్వరి మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## విద్యతో ఉన్నత లక్ష్యాలు సాధ్యం



**ఎర్రవల్లి:ఇటికాల/(ప్రజా జ్యోతి)ఫిబ్రవరి 17:**
విద్య ద్వారా ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని బీచుపల్లి పదవ పటాలము కమాండెంట్ జయరాజు అన్నారు.మంగళవారం టెన్త్ బెటాలియంలోని సాయుధ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఏడవ వార్షికోత్సవాన్ని ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజలను చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ విద్యార్థులకు పదోతరగతి,ఇంటర్ మీడియాట్ విద్యా కీలకమని ఆన్‌లైన్ క్లాస్‌లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థుల కు ఏమైన ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారులు లేద తమ దృష్టికి తీసుకుని వస్తే సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం అధికారులను శాలలతో సన్మానించారు,జోగులాంబ గద్వాల జిల్లా విద్యాధి అధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ,విద్యతోనే ఉన్నత స్థానాలను చేరుకునే అవకాశం ఉందని పతి విద్యార్థి నాయకత్వం లక్షణాలను అలవర్చుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు వేదిక అవుతాయన్నారు,అనంతరం విద్యార్థులు ఆట పాటలతో అలరించారు, ఈ కార్యక్రమంలో:ఎరవల్లి మండల విద్యాధికారి అమీర్ భాష,హెచ్‌ఎం షేక్షావలి,సర్పంచ్ అనిత కృష్ణ సాగర్, ఉపాధ్యాయులు సుమిత్ర, ధరణి,గీత, యుగంధర్,నాగరాజు,శ్రీను, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు..

## గట్టు మల్లికార్జున స్వామికి బోనాలు సమర్పించిన యాదవులు



**నాగర్ కర్నూల్ :ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)**
నాగర్ కర్నూల్ మండల సరిహద్దులోని గుడిపల్లి గట్టుపై కొలువుదీరిన మల్లికార్జున స్వామికి మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గుడిపల్లి శానాయపల్లితో పాటు చుట్టుపక్కల గ్రామాలకుచెందిన యాదవులు మంగళవారం అమావాస్య సందర్భంగా కొత్త కుండలో పచ్చి పులుసు, బెల్లమన్నం భోజనం మల్లికార్జున స్వామికిసమర్పించారు.చుట్టు పక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలనుస్వీకరించారు.ఇక్కడ యాదవులే పూజారులుగా కార్యక్రమాలు నిర్వహించడం విశేషం.

# శ్రీ అభయాంజనేయ స్వామికి అమావాస్య ప్రత్యేక పూజలు





**కొల్లాపూర్ ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ ఆవరణ లో వెలిసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి కి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు ప్రతి అమావాస్య రోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ భక్తులకు అన్నదానము ను చేస్తున్నారు.

మంగళవారం ( 17-2- 2026) రోజు కొల్లాపూర్ పట్టణ నివాసి రేషన్ డీలర్ సోమిశెట్టి రాజయ్య శెట్టి దంపతులు అభయాంజనేయ స్వామి కి ఆలయ అర్చకులు వాసు ఆధ్వర్యం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ పూజా కార్యక్రమాలలో కొల్లాపూర్ పట్టణ ఆర్యవైశ్య సంఘ నాయకులు ఆకుతోట శేషయ్య శెట్టి, ఏ.ఎం. స్వామి, సవాల శివ నారాయణ, ఆముదాల రఘు , ఆకుతోట రాజశేఖర్ శెట్టి , చిత్తనూరు రాము శెట్టి , సోమిశెట్టి సాయిబాబా, గుర్రం రాజు, సీమర్ల భాస్కర్ రెడ్డి, అయ్యప్ప దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పట్టపర్ల శ్రీనివాసులు గౌడ్, రేజర్ల సాయిబాబు, విజయ్ గౌడ్, గోవిందు తదితరులు పాల్గొని అంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం అమావాస్య రోజు శ్రీ అభయాంజనేయ స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన పూజా దాతలు, అన్న ప్రసాద వితరణ దాతలు సోమిశెట్టి రాజయ్య శెట్టి ఆయన సతీమణి కి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భం గా అయ్యప్ప స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు శ్రీనివాసులు గౌడ్ మాట్లాడుతూ ప్రతి అమావాస్య రోజు అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు భక్తులకు అన్న ప్రసాదాలు వితరణ చేస్తున్నట్లు తెలియజేశారు.

ఈ పూజా కార్యక్రమాలలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలలో పాల్గొనదల్చిన భక్తులు విరాళాలు అందించే భక్తులు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ సభ్యులను సంప్రదించాలని ఆయన భక్తులకు పూజాదాతలకు విజ్ఞప్తి చేశారు.

# ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి)**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా మంగళవారం రాష్ట్రముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డితో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మంత్రి వాకిటి శ్రీహరి,ఎంపీ డా.మల్లు రవి,ఎమ్మెల్యేలు మేఘారెడ్డి,తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివాసేనరెడ్డిలతో మర్యాదపూర్వకంగా కలిసిశుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు.



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**

మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు .బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, రైతుబంధు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు ముంత మల్లయ్య ఆధ్వర్యంలో ఈ వేడుకలను పార్టీ శ్రేణులు ఉత్సాహంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి పరస్పరం మిఠాయిలు పంచుకున్నారు.ఈ సందర్భంగా రైతుబంధు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు ముంత మల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు.రైతుబంధు, మిషన్ భగీరథ వంటి పథకాలతో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించిన కేసీఆర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వంగల రాజు రెడ్డి,జొల్లు నారాయణ,వేటూరి కురుమయ్య, సంగినేనిపల్లి వేణుమాధవరెడ్డి,జురునారాయణ,అయ్యన్న,ఆంజనేయులు,బోయ కుర్మయ్య,రాంబాబు,బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ముంత శివ,వీరబాబు,శేఖర్,నరేందర్, గంగోలి, మీసాల శివ, మీసాల రాముడు,వీరస్వామి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు




**కల్వకుర్తి, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) :**

బీఆర్ఎస్ నాయకులపై ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతుందని రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ యడ్మ సత్యం లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ నుంచి 8 మంది కౌన్సిలర్లు విజయం సాధించారు. అందులో
బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఒక కౌన్సిలర్ అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి చైర్మన్ పదవిని కట్టబెట్టి,
ఆమనగల్ మున్సిపాలిటీలో ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడం జరిగిందని బీఆర్ఎస్ నాయకులు సోమవారం నిరసన చేయడంతో ప్రభుత్వం తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ పై కేసులు నమోదు చేయడంతో మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కలకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ యడ్మ సత్యం లు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పల వెంకటేష్‌పై అక్రమ కేసు పెట్టడం రాజకీయ కక్ష సాధింపు చర్య అని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కూనిచేసే విధంగా వ్యవహరించిన అధికార పార్టీ చర్యలను తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన ప్రజాప్రతినిధులను ప్రలోభాలకు గురిచేసి పార్టీ మార్పులు చేయించడం ప్రజా తీర్పుకు అవమానమని పేర్కొన్నారు. ఆర్య వైశ్య సంఘం నాయకులు, బీఆర్ఎస్ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు ఉప్పల వెంకటేష్‌పై ప్రభుత్వం నమోదు చేసిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.
వివిధ అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలను అణచివేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, బావండ్ల మధు, కల్వకుర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, కౌన్సిలర్ షాహెద్, వెల్దండ మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్,
మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్,యంగంపల్లి సర్పంచ్ యాదగిరి రెడ్డి,పట్టణ, మండల సంబంధించిన వివిధ మాజీ కౌన్సిలర్లు,సర్పంచ్లు,మాజీ సర్పంచ్లు,వార్డు సభ్యులు, కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ స్వప్న శిల్పకు సన్మానం

**కొల్లాపూర్ ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మున్సిపాలిటీ 11 వ వార్డ్ కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం చేసిన స్వప్న శిల్ప మేడంను అభినందనలు తెలుపుతూ
నూతన కౌన్సిలర్ గా ఎన్నికైన సందర్భంగా సాలువతో సన్మానించిన ఎంపీ మల్లు రవి ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి 407 ఓట్ల భారీ మెజార్టీతో గెలిచి నిన్న కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు గారి నివాసంలో కౌన్సిలర్ స్వప్న శిల్ప కిరణ్ తేజ గౌడ్ గారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి. అదేవిధంగా మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా శాలువాతో సత్కరించారు. వారితో పాటు డిసిసి మాజీ చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి ఏఐ. సీసీ. జనరల్ సెక్రెటరీ కేతూరి వెంకటేష్ ఉన్నారు.



# తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసిన కారణజన్ముడు కేసీఆర్

## -10 ఏళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ సుభిక్షం
## -రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ విధ్వంసం

**చిన్నంబావి, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రంలోని ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు
బర్త్ డే కేక్ కట్ చేసి పంపిణీ చేశారు చిన్నంబావి మండల కేంద్రంలో మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. కార్యక్రమాన్ని భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మాజీ జెడ్పిటిసి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు మాజీ జెడ్పిటిసి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జెడ్పిటిసి వెంకటరమణమ్మ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, స్వయంపాలన లక్ష్యంగా ప్రాణాలకు తెగించి పోరాడిన ఉద్యమ నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. పద్నాలుగేళ్ల సుదీర్ఘ ఉద్యమానికి నాయకత్వం వహించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఘనత ఆయనదేనని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం 24 గంటల ఉచిత విద్యుత్, రైతు బంధు, రైతు బీమా, మిషన్ భగీరథ వంటి సంక్షేమ--అభివృద్ధి పథకాల ద్వారా తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపిన దూరదృష్టి గల నాయకుడు కేసీఆర్ అని అన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. చిన్నంబావి బస్టాండ్ ఆవరణలో బాణాసంచా పేల్చి భారీ కేక్ కటింగ్ నిర్వహించారు. అనంతరం, వారి పట్ల పార్టీకి ఉన్న సామాజిక బాధ్యతను చాటుకున్నారు.
కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కేసిరెడ్డి.వెంకటరమణమ్మ చిన్నారెడ్డి, చిన్నంబావి ఉపసర్పంచ్ బిచ్చన్న, ఈశ్వర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ దేగ శేఖర్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ తగరం కురుమయ్య, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు కాజా పాషా, కేతపాగ మధు, రమేష్, ఆంజనేయులు, కానుకల రాజు, మల్లికార్జున్, ఎరుమయ్య, వంశీతో పాటు వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

